తాగునీటి సమస్య పరిష్కారం కోసం

అమృత్ 2.0 పథకం

- పర్యాటక, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

గద్వాల/గద్వాలటౌన్, జనవరి 24 : గద్వాల మున్సిపాలిటీ పరిధిలో వచ్చే 50ఏండ్ల వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా అమృత్ 2.0 పథకం కింద చేపట్టే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పర్యాటక, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణ సమీపంలోని నదిఅగ్రహారం ఫిల్టర్ బెడ్ వద్ద అమృత్ 2.0 పథకం ద్వారా మంచినీటి సరఫరా అభివృద్ధి పనులకు నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, కలెక్టర్ సంతోష్,మున్సిపల్ చైర్మన్ కేశవ్‌తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గద్వాల మున్సిపాలిటీలో తాగునీటి పరిష్కారానికి అమృత్ 2.0పథకం కింద రూ.63.25కోట్ల వ్యయంతో నీటి సరఫరా అభివృద్ధి పథకానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.28.75కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ సంస్థల ద్వారా రూ.34.50కోట్ల భాగస్వామ్యంతో పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఎంపీ మల్లురవి మాట్లాడుతూ అమృత 2.0 పథకం అధికారిక కార్యక్రమం కాబట్టి ప్రోటో కాల్ నిబంధనలు ఉంటాయని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొన్నిసార్లు ప్రజాప్రతినిధులను స్టేజిపైకి పిలవలేకపోవచ్చని ఇది రాజకీయ వేదికకాదని మాజీ జెడ్పీచైర్మన్‌ను ఉద్దేశించి.(స భముంచి వెళ్లిపోయినం దుకు) మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం అని ఇందులో అన్ని నదుల నీళ్లు వచ్చి కలుస్తాయని సహనం, ఓపికతో అందరం పార్టీ కోసం కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గద్వాల మున్సిపాలిటీలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం కోసం అమృ 2.0 పథకం కింద రూ.63కోట్లతో పనులు చేపడు తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న పథకం మరో 50ఏండ్ల వరకు ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా ప్రజలకు ఉపయోగ పడు తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్,మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య, పబ్లి క్‌హెల్త్ ఈఈ విజయభాస్కర్, మున్సిపల్ కమిషనర్ దశరథం కౌన్సిలర్లు మాణిక్యమ్మ, మురళి పాల్గొన్నారు.

వార్షిక బ్రహ్మోత్సవాలకు ప్రముఖుల ఆహ్వానం

అలం పూర్, జనవరి 24 : జోగుళాంబ వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆలయ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ఈవో శుక్రవారం పలువురు ప్రము ఖులను ఆహ్వానించారు. వారిలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, కలెక్టర్ సంతోష్‌కుమార్ ఉన్నారు.

గ్రామ సభల్లో పెల్లుబిక్కిన

నిరసనలు.. నిలదీతలు

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ , జనవరి 24 : కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాల కోసం గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో నాలుగో రోజు నిరసనలు, నిల దీతలు వెల్లు వెత్తాయి. అనర్హులకు అందలం అందిస్తున్నారంటూ జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఆయా గ్రామాల్లో ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులపై మండిప డ్డారు.

☛ అయిజ మండలంలోని ఉప్పల గ్రామంలో అధికారులు గ్రామ సభ నిర్వ హించారు. అన్ని అర్హతలున్నప్పటికీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు కలిసి తమకు ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చేయడం లేదని ప్రజలు ఆరో పించారు. కాంగ్రెస్ నాయకులతో అధికారులు కుమ్మక్కై లబ్ధిదారులను ఎంపిక చేశారని వాపో యారు. అలాగే పులికల్, మేడి కొండ తదితర గ్రామాల్లోని లబ్ధిదారులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు.

☛ ధరూరు మండలంలోని నీల పల్లి గ్రామంలో నిర్వ హించిన గ్రామ సభలో ప్రజలు లబ్ధిదారుల వివరాలు చూసి అస హనం వ్యక్తం చేశారు. ఇదేమీ గ్యారెంటీ ప్రభుత్వం, సంక్షేమం అంతా సమస్యల వలయంలా ఉందని పంచాయతి కార్యదర్శులపై మండిప డ్డారు.

☛ వడ్డేపల్లి మండలంలోని కొంకల గ్రామంలో గ్రామసభలో ఎంపికైన జాబితాపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో సర్వేచేసిన వారు ఇండ్లు ఉన్న వారికి కూడా రేకుల షెడ్డు, సిమెంట్ రేకులు అన్నీ తప్పులు రాశారని, ఆత్మీయ భరోసాలో అభ్యంతరాలు ఉన్నాయన్నారు.

వడ్డేపల్లి మండలంలో సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ప్రజలు

మానవపాడు మండలకేంద్రంలో మహిళను అడ్డుకుంటున్న పోలీసులు

☛ మానవపాడు మండలకేంద్రంలో ప్రత్యేకాధికారి సక్రియానాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించగా లిస్టులో చాలావరకు అనర్హుల పేర్లు ఉన్నాయని అసలైన పేదలపేర్లు లేవని అధికారులను నిలదీశారు. అధికారులను అడిగేందుకు వెళ్తున్న ప్రజలను పోలీసులు దగ్గరకు రానీయకుండా బయటకు వెళ్ల గొట్టారు. దీంతో సమాధానం చెప్పలేని తాసీల్దార్ సభమధ్యలోనే వెళ్లేందుకు ప్రయత్నించారు. ప్రజలకు సమాధానం చెప్పలేక సహనం కోల్పోయి మేము చదివిన లిస్టు మాత్రమే చివరిదన్నారు. గ్రామానికి చెందిన ఓరైతు రూ.45 వేల రుణమాఫీ కూడా కాలేదని అధికారులు తప్పు చేసినన్ను కమిషనర్ దగ్గరకు వెళ్లి తెలుసుకోవాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని నిలదీయడంతో అధికారులు సమా ధానం దాట వేశారు. రుణమాఫీ కాక పోతే కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తానని హెచ్చరించారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమా ధానం అధికారులు దాటవేశారు.

కేతేపల్లిలో నిర్వహించిన గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

☛ ఉండ మ్మెల మండలం చిన్న ఆముదాలపాడులో నిర్వహించిన గ్రామసభలో రేషన్ కార్డు రాని వారు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొలాలు ఉన్న పెద్ద రైతులకు రేషన్‌కార్డుల్లో పేరు నమోద య్యాయని కానీ నిరుపేదలకు రేషన్‌కార్డులు మంజూరు కాలేదని అధికారుల నిర్లక్ష్యం కారణంగా పేదలు అన్యాయం జరిగిందని అధికారుల తీరుపై ప్రజలు అగ్ర హించారు.

☛ పాన్‌గల్ మండలంలోని కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి తండాలో నిర్వ హించిన గ్రామసభలో బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులపై ప్రధానంగా చర్చ జరి గింది. గ్రామసభలో జాబితా చదువుతుండగా అర్హులపేర్లు లేవంటూ, ఏప్రాతిపాదికన జాబితా తయారు చేశారని నిల దీశారు. మేము అర్హులం కాదా? అనర్హులను ఎలా ఎంపిక చేశారని అంటూ గ్రామస్తులు నిల దీశారు.

గంధరగోళంగా మున్సిపల్ సమావేశం

- ఒకే వార్డుల్లో బోర్ల తవ్వకాలపై రసాభాస

వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై మాట్లాడుతున్న బీఆర్ఎస్ కౌన్సిలర్ గట్టుయాదవ్

వనపర్తి,జనవరి 24(నమస్తే తెలంగాణ) : మున్సిపాలిటీ చివరి సమావేశం గందర గోళంగా ముగిసింది. పాలకవర్గం గడువు ఈనెల 26తో ముగుస్తున్న వేళ చివరి సమా ఖంగా శుక్రవారం నిర్వ హించారు. సమా ఖానికి కొంత ఆలస్యంగా ఎమ్మెల్యే మేఘా డ్డి చేరు కోగా చైర్మన్ పుట్టపాగ రవి అధ్య క్షున వహించారు. అయితే అధికార పార్టీకి చెందిన వార్డుల్లో కొంతకాలంగా కొత్తగా బోర్లు వేయడం..మోటర్లు బిగిం చడం చేశారు. ఇందుకోసం ఎమ్మెల్యే నిధుల నుంచి ఇచ్చారని అధికారులు చెప్పినా తీరా సమా ఖంలో మున్సిపల్ నిధులను కేటా యించేలా సర్కులర్ పెట్టడంతో గందర గోళం మొదలైంది. ఒక్కొక్క వార్డులో అధికార పార్టీ కౌన్సిలర్లు మూడు, నాలుగు బోర్లు వేసుకున్నారు. దీనిపై ప్రతిపక్ష కౌన్సిలర్లు గట్టు యాదవ్, బండారు కృష్ణ, పెండెం నాగన్న, కంచె రవి, లక్ష్మీనారాయణ, శ్రీధర్ ప్రశ్నల వర్షం కురి పించారు. అలాగే 33వార్డులకు ఒక్కొక్క వార్డుకు జనరల్ ఫండ్ నుంచి రూ. 5లక్షలను పెడుతూ అధికారపార్టీకి చెందిన వారు ప్రతినిత్యం వహిస్తున్న వార్డుల్లో అదనంగా 15వ ఆర్థిక సంఘం నిధులను అభివృద్ధి పనులకు కేటాయించారు. దీనిపై సభలో ప్రతిపక్ష కౌన్సిలర్లు రసాభాస చేశారు. బోర్ల తవ్వకాల్లో తప్పులు జరు గుతున్నాయని, ఒకే యజమానితో బోర్లు వేయిస్తూ, మోటర్లు బిగిస్తూ నిధులను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అలాగే మిగిలిన 20శాతం రోడ్డు విస్తరణ పనులపై ప్రతిపక్ష కౌన్సిలర్లు సభలో నిల దీయగా, చేస్తాం... చూస్తామంటూ సమా ధానం దాట వేశారు.

కౌన్సిలర్లకు సన్మానం..

సమావేశానికి కొంత ఆలస్యంగా వచ్చిన ఎమ్మెల్యే మేఘా డ్డి 33మంది కౌన్సిలరను శాలువాలతో సన్మానించారు. అన్ని వార్డులకు సమానంగా నిధులను మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కాగా, మున్సిపాలిటీలో మిగిలిన కొన్ని పనులకు శనివారం శంకుస్థాపనలు చేయాలని సభలో నిర్ణయించారు.

పీజీ సెంటర్‌ను తనిఖీ చేసిన న్యాక్ బృందం

గద్వాల రూరల్,జనవరి 24: జిల్లా కేంద్రంలోని నదిఅగ్రహారం వద్ద ఉన్న పీజీ కేంద్రాన్ని శుక్రవారం న్యాక్ పీర్ బృందం సందర్శించారు. ముందుగా పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చవ్వా వెంకట్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికా రు. పీజీ సెంటర్ విద్యార్థునులు కోలాటం నృత్యప్రదర్శనలు, బోనాలు, పుర్ణకుం భతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం న్యాక్ పీర్ బృందం సభ్యులు ఆచార్య అన్న స్వామి నారాయణ మూర్తి, డాక్టర్ జయశ్రీ, పాల మూరు విశ్వవిద్యాలయ సభ్యులు డాక్టర్ నాగం కుమారస్వామి రికార్డులు, కళాశాల తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అరవింద్, డాక్టర్ మహేందర్, మంగళగిరి శ్రీనివాసులు, గోపినాథ్ రాథోడ్, గణేష్, రవి శేరిన్, ఆంజ నేయులు పాల్గొన్నారు.

గల్లంతైన ప్రజాపాలన దరఖాస్తుల సంగతేంది ?

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

ఉత్తనూర్‌లో దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలని నిరసన తెలుపుతున్న గ్రామస్తులు, బీఆర్ఎస్వీ నాయకులు

అయిజ, జనవరి 24 : గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అట్ట హాసంగా స్వీకరించిన ప్రజాపాలన దర ఖాస్తులను ఆన్‌లైన్ చేయకుండా గల్లం తూగా, ప్రస్తుతం ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు లబ్ధిదారులు దూరమవుతున్నా ప్రభుత్వం స్పందిం చడం లేదని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వపల్లయ్య ఆరో పించారు. శుక్రవారం మండలంలోని ఉత్తనూర్‌లో 75 ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయకపోవడంతో 75 కుటుంబాలు సంక్షేమ పథకాలకు అర్హులు కాకపోవడంతో పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతుండగా, బీఆర్ఎస్వీ నాయకులు మద్దతు పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, రాజు, బాధితులు గంగన్న, రంగదాస్, నర్సిం హాలు పాల్గొన్నారు.

ఆర్టిజన్స్‌కి అండగా బీఆర్ఎస్

గద్వాలటౌన్, జనవరి 24 : విద్యు త్ ఖో విధులు నిర్వర్తిస్తున్న ఆర్టిజన్స్ సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయం ఎదుట ఆర్టిజన్స్ శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టిజన్స్‌ను రెగ్యులర్ ఉద్యో గులుగా గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్టిజన్స్ జేఏసీ చైర్మన్ రాజు, రామకృష్ణ, కుమార్, శివప్రసాద్, అనంత డ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే మహిళా సాధికారిత

- జిల్లా జడ్జి రజనీ

అమరచింత, జనవరి 24: బాలికల చదువుతోనే మహిళ సాధికారిత సాధ్యమ వుతుందని వనపర్తి జిల్లా సివిల్ కోర్టు జెడ్జీ రజనీ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట తిప్పడంపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రజలకు టీబీ పరీక్షలు నిర్వహించగా డీఎంహె ఓ తోపాటు సెంట్రల్ టీం డైరెక్టర్ సభ్యులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో వంది మందిపైగా టీబీ పరీక్షలు నిర్వహించగా 9మందికి టీబీ నిర్ధారణ కావడంతో మందులను అంద జేశారు. కార్యక్రమంలో వైద్యా ధికారులు సాయినాథ్‌రెడ్డి, వైద్యులు పరిమిళ, రూప శ్రీ, నికిత, నందకి శోర్, సురేందర్‌గౌడ్ ఉన్నారు.

అమరచింతలో నిర్వహించిన టీబీ నిర్ధారణ శిబిరంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో శ్రీనివాసులు

టీబీ రహిత సమాజానికి కృషి చేయాలి

- డీఎంహెచ్‌వో శ్రీనివాసులు

అమరచింత, జనవరి 24: టీబీ రహిత సమా జానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఎం హెచ్‌వో శ్రీనివాసులు, గ్లోబల్ ఫౌండేషన్ సెంట్రల్ టీం డైరెక్టర్ బాలసు బ్ర హ్మణ్యం పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట తిప్పడంపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రజలకు టీబీ పరీక్షలు నిర్వహించగా డీఎంహె ఓ తోపాటు సెంట్రల్ టీం డైరెక్టర్ సభ్యులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో వంది మందిపైగా టీబీ పరీక్షలు నిర్వహించగా 9మందికి టీబీ నిర్ధారణ కావడంతో మందులను అంద జేశారు. కార్యక్రమంలో వైద్యా ధికారులు సాయినాథ్‌రెడ్డి, వైద్యులు పరిమిళ, రూప శ్రీ, నికిత, నందకి శోర్, సురేందర్‌గౌడ్ ఉన్నారు.

గణతంత్ర వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

వనపర్తి టౌన్, జనవరి 24: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనవరి 26న ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న గణతంత్ర వేడుకల ఏర్పాట్లను శుక్రవారం అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, జి.వెంక ట్వేర్లు, డీఎస్పీ వెంక ట్వేర్‌రావుతో కలిసి ఆయన పరి శీంచారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే అతి థులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు కూర్చోవ డానికి సరైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వేదిక ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్వాతంత్ర్య సమరయో ధులకు సన్మానం, పోలీస్ కవాతు, శక టాల ప్రదర్శన, జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వ హించే దుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రమణ్యం, ఏవో భానుప్రకాశ్, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన ఉండాలి : అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా వాటిని తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లాస్థాయిలో రోడ్డు భద్రతపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వ హించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మండలస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ పోటీల్లో వీపనగండ్ల విద్యార్థుల బృందం ప్రథమ స్థానంలో నిలువగా , మదనాపురం, కొత్తకోట మండలాల విద్యార్థులు తరువాతి స్థానాల్లో నిలిచారు. ఈ క్విజ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని అదనపు కలెక్టర్ అభినందించారు. గెలు పొందిన టీమ్‌లకు త్వరలోనే బహుమ తు ప్రదానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

- ఆర్టీసీ డ్రైవర్లకు సంఘీభావం ప్రకటించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఆర్టీసీ డ్రైవర్లు రూపొందించిన బ్యానర్‌పై సంతకం చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, జనవరి 24 : ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని ఎమ్మెల్యే మేఘా డ్డి అన్నారు. శుక్రవారం డ్రైవర్స్ డేను పురస్కరించుకొని ఆర్టీసీ సంస్థ తరు ఫున డిపో మేనేజర్ వేణుగోపాల్, ఇతర సిబ్బంది ఎమ్మెల్యే మేఘా రెడ్డిని కలిశారు. ఎమ్మెల్యే ఆర్టీసీ బస్సు డ్రైవర్లలందరికీ డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రోడ్డు భద్రతలో తన వంతు పాత్ర పోషిస్తానని ప్రత్యేకంగా తయారు చేయించిన బ్యానర్‌పై ఎమ్మెల్యే తొలి సంతకం చేసి డ్రైవర్లకు సంఘీ భావం ప్రక టించారు.

ఆర్టీసీ అభివృద్ధిలో డ్రైవర్లది కీలకపాత్ర: డీఎం

ఆర్టీసీ అభివృద్ధిలో డ్రైవర్లది కీలకపాత్ర అని డీఎం వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం డ్రైవర్స్ డే సందర్భం గా వనపర్తి బస్సు డిపో నుంచి డ్రైవర్లు, విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ డ్రైవర్లలో ఆత్మస్థైర్యం నింపేం దుకు డ్రైవర్స్ డేను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాజంలో డ్రైవర్లు ముఖ్య పాత్ర పోషిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సంస్థ సిబ్బంది, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శక పాలన కోసమే గ్రామ సభలు

గోపాల్‌పేట, జనవరి 24 : తెలంగాణలో పారదర్శక పాలన అందిం చానికే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలను గ్రామ గ్రామాన నిర్వహిస్తుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఏదుట్ల, చాకల్‌పల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఏదుట్ల గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ తిలక్‌కుమార్ డ్డి, ఎంపీడీవో శంకర్‌నాయక్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, ఏఈవో అంజనమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

పూడూరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల రూరల్/ మల్దకల్, జనవరి 24: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిం చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ డ్డి అన్నారు.శుక్రవారం గద్వాల మండలంలోని పూడూరు గ్రామం, మల్దకల్ మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో శుక్రవారం నిర్వహించిన గ్రామస భకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. అనంతరం రైతు వేదిక సమీపంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ నమూనా నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజల చేశారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు మాట్లాడుతూ ప్రజల పేర్లు లిస్టులో రాకుంటే వారు మళ్లీ దర ఖాస్తు చేసు కోవాలని అలాగే ఇది నిరంతరం ప్రకియ అని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంక టేశ్వర్లు, ఎంపీడీవోలు ఉమాదేవి, ఆంజ నేయరెడ్డి, తాసీల్దార్ జుబేర్ మొహినుద్దీన్, నాయకులు మాజీ ఎంపీపీ రాజా డ్డి, ఏఈవో రవికుమార్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జములమ్మ ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకట్రాములు,మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సత్యా డ్డి,విక్రమ్‌సింహా డ్డి,మాజీ ఎంపీపీ ప్రతా గౌడ్, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ డ్డి, రాజ శేఖర్, శ్యామ్, లక్ష్మీకాంత డ్డి, వెంక ట్డి,కేశవరెడ్డి,నరేందర్‌రెడ్డి,చిన్నయ్య,లఘునా యకుసత్యారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గోపాల రెడ్డి, నరేందర్, మధు, నారాయణ, పర శాముడు, తిమ్మరాజు, ప్రభాకర్, మండల యూత్ అధ్య క్షుడు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

గద్వాల టౌన్, జనవరి 24 : రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగా హన కలిగి ఉండాలని, నియమ నిబంధనలు తప్పక పాటించాలని ఆర్టీవో కృష్ణారెడ్డి అన్నారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రారం భించారు. ఈ సందర్భంగా అవగా హన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ ర్యాలీకి ఆయనతో పాటు ఆర్టీసీ డీఎం మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఉత్తమ డ్రైవర్లుగా ఎంపికైన రాములు, సతీశ్‌బాబు, బీవీ రాములును సన్మానించారు. కార్యక్రమంలో డీఎం ట్రాఫిక్ ఎస్సై బాల చంద్రుడు, సీనియర్ అసిస్టెంట్ రమేశ్, సీఐ జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కోతులు మృతి

పాన్‌గల్, జనవరి 24: విద్యుదాఘాతానికి నాలుగు కోతులు మృతి చెందాయి. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక భాగాన పంటకు అడవి పందుల నుంచి రక్షణకోసం చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. శుక్రవారం కోతులు వాటికి తాకి మృతి చెందాయి. అదేవిధంగా పక్కనే కళాశాల, ఎస్సీ బాలుర వసతి గృహం ఉండడంతో అటువైపు వెళ్లే విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది. పంట రక్షణకు విద్యుత్‌తీగలను వాడొద్దని పోలీసు అధికారులు చెబుతున్నా మార్పు రావడంలేదని ప్రజలు వాపోతున్నారు.

సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలి

మానవపాడు, జనవరి 24 : గర్భిణులు ప్రభుత్వ దవాఖానలో సాధారణ ప్రసవం చేయిం చకు నేలా అవగాహన కల్పించాలని డీఎంఅం డ్రోచ్‌వో సిద్ధప్ప సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు రిజ్వాన, డాక్టర్ ప్రసూనరాణి, రాజు, సింధు, తిరుమల్‌రావు, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలి

పాన్‌గల్, జనవరి24: బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. మండలకేంద్రంతోపాటు జమ్మాపూర్ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఇద్దరు బడిబయటి పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. అనంతరం జమ్మాపూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని హెచ్‌ఎం పద్మకు సూచించారు.

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

సీఎంఆర్ చెక్కులు అందజేత

అలంపూర్, జనవరి 24 : బడుగు బల హీన వర్గాల పేదలకు ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుం టుందని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సుమారు 12 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస డ్డి, వెంకట్రామయ్యశెట్టి, రుక్కు, జయరాముడు, దేవరాజు, శేఖర్ డ్డి, జితేందర్ గౌడ్, అల్లాబక్ష్, మహేశ్, సుదర్శన్‌గౌడ్, సుష్మారావు పాల్గొన్నారు.

30న పాత వస్తువుల బహిరంగ వేలం

వనపర్తి టౌన్, జనవరి 24 : జిల్లా పోలీస్ కార్యాలయంలో వినియోగించిన వివిధ రకాల పాత సామానులకు ఈనెల 30వ తేదీన బహిరంగ వేలం నిర్వ హిస్తున్నట్లు శుక్రవారం ప్రకటనలో ఎస్పీ రావుల గిరి ధ్ తెలిపారు. పాత వస్తువులు జన రేటర్లు, కంప్యూటర్లు, ట్యాబ్‌లు, ఇనుప బీరువాలు, ఇనుప ర్యాక్‌లు, ఇనుప మంచాలు, ఇనుప బెంచీలు, ఇ